విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

సోమవారం 11 నవంబరు 2024 8 పేజీలు

గుంటూరు అరణ్యభవన్‌లో ఆదివారం జరిగిన రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. స్మారక స్థూపం వద్ద అమరవీరులకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. -వార్త మెయిన్‌లో...

శాంతమ్మ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-తిరువూరు: ఇటీవల మరణించిన తూము శాంతమ్మ భారత కమ్యూనిస్టు పార్టీకి అందించిన సేవలు మరువలేనివి అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ అన్నారు. తిరువూరు పర్యటనలో భాగంగా వారు ఆదివారం పెద్దవరంలోని శాంత కుమారుడు సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. శాంతమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతమ్మ తన కుటుంబాన్ని కమ్యూనిస్టు ఉద్యమాల వైపు నడిపించి ప్రోత్సహించారని తెలిపారు. తన కుమారులకు వెన్నంటిఉండి తన కుటుంబంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పిల్లలను కమ్యూనిస్టు ఉద్యమాలు వైపు నడిపించి ఎంతో అద్భుతమైన -మిగతా 2 లో ...

18న సచివాలయాల వద్దకు

పేదలను సమీకరించండి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి ఒక్కొక్క ఇంటి నిర్మాణ ఖర్చులకు రూ.5లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తయారు చేసిన వ్యక్తిగత అర్జీలతో అర్హులైన పేదలను ఈ నెల 18వ తేదిన ఆయా గ్రామ, వార్డు సచివాలయాల వద్దకు సమీకరిచి అధికారులకు అర్జీలను సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.కోటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం -మిగతా 2 లో ...

చేనేతలను అన్ని విధాల ఆదుకుంటాం

కొలనుకొండలో పద్మశాలి భవన్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్

విశాలాంధ్ర-తాడేపల్లి: కూటమి ప్రభుత్వంలో చేనేతలను అన్ని విధాల ఆదుకుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తాడేపల్లి బైపాస్ రోడ్డులోని కొలనుకొండ సమీపంలో పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్(పివా) ఆధ్వర్యంలో చేపడుతున్న నూతన పద్మశాలీ భవన్ శంకుస్థాపన కార్యక్రమానికి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పద్మశాలీ భవన్ కు శంకు స్థాపన చేశారు. పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు దంపతులు పూజా -మిగతా 2 లో ...

టీడీపీ సభ్యత్వం భవిష్యత్‌కు పునాది : పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: 'కార్యకర్త ధైర్యంగా ఉంటే పార్టీ దృఢంగా ఉంటుంది, తద్వారా రాష్ట్రం పటిష్టంగా ఉంటుంది. మీరు నమోదు చేసే పార్టీ సభ్యత్వం రాబోయే 10 ఏళ్ల భవిష్యత్తుకు పునాది కాబోతుందని గ్రామీణాభి వృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పెమ్మసాని ముఖ్యఅతిథిగా -మిగతా 2 లో ...

కూటమి హయాంలో

బంగారంగా ఇసుక

సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్

విశాలాంధ్ర-దాచేపల్లి: కూటమి ప్రభుత్వ హయంలో బంగారంగా మారిన ఇసుక ఒక ట్రాక్టర్ ధర రూ.8 వేలకు అమ్ముతున్నట్లు సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ ఆరోపించారు. పార్టీ గురజాల నియోజక వర్గ స్థాయి కమిటీ సమావేశం ఆదివారం నారాయణపురంలో -మిగతా 2 లో ...

చేతివృత్తిదారులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

చేతివృత్తిదారుల సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా గౌరవాధ్యక్షుడు దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: చేతివృత్తిదారులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని చేతివృత్తిదారుల సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా సమితి గౌరవాధ్యక్షుడు దోనేపూడి శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల జరిగిన వృత్తిదారుల సమాఖ్య ప్రథమ మహాసభ -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

శాంతమ్మ సేవలు మరువలేనివి

మాతృమూర్తిగా నిరూపించుకున్నారని కొనియాడారు. ఇలాంటి తల్లి కమ్యూనిస్టుల ప్రోత్సహిస్తూ ఉంటే ప్రపంచాన్ని జయించవచ్చని పేర్కొన్నారు. ఎన్నో ఉద్యమాలు చేసి జైలుకు వెళ్లినా, తిరిగి ఇంటికి రాగానే వారు చూపించే ప్రేమకు దాసోహం అన్నారు. ఉద్యమాలు చేసేటప్పుడు తగిలిన దెబ్బలు, దురహంకారులు కొట్టిన దెబ్బలు, దోచుకు తినే వారి మాటలు, ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న కుమారులకు ఇంటికి వచ్చిన వెంటనే తల్లి ప్రేమతో మనోధైర్యాన్ని కల్పించారని చెప్పారు. మీరు ఉద్యమాల్లో ఉండండి కుటుంబాన్ని నేను చూసుకుంటా అని భరోసా ఇచ్చే శాంతమ్మ వంటి తల్లులకు వందనం అన్నారు. తూము కృష్ణయ్య, ఆయన సతీమణి లక్ష్మి, వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా,వ్యవసాయక కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, స్థానిక నాయకుడు పగిడిమల్లి రవి, ఎల్లంకి రాధన్న, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పసుపులేటి వెంకయ్యను కలిసిన సీపీఐ నేతలు

సీనియర్ నాయకుడు పసుపులేటి వెంకయ్య వారి సతీమణి లలితమ్మని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ మర్యాదపూర్వకంగా కలిశారు. వెంకయ్య బాగోగులను, ఆరోగ్య స్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ మూడు పర్యాయాలు ఉమ్మడి కృష్ణాజిల్లాకి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలను నిర్వర్తించి కమ్యూనిస్టు పార్టీకి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి జిల్లాల్లో ఎన్నో భూ పోరాటాలలో పాల్గొని నిరుపేద కుటుంబాలకు భూములు వచ్చేలా చేసి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన నాయకుడు పసుపులేటి వెంకయ్య వారు చేసిన సేవలను ఈ సందర్భంగా అభినందించారు.

18న సచివాలయాల వద్దకు పేదలను సమీకరించండి

రంగాపురంలో ఆదివారం అడపా సుబ్బారావు అధ్యక్షతన జరిగిన మైలవరం, రెడ్డిగూడెం మండలాల వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలిస్తున్న కూటమి ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల ప్రకారం నివేశన స్థలాలను తక్షణమే అర్హులైన పేదలకు మంజూరు చేయాలన్నారు. గతంలో సెంటు, సెంటున్నర ఇచ్చిన వారికి మూడు 3 సెంట్లకు పెంచాలని, నిర్మాణ ఖర్చులు కింద ఇస్తామన్న రూ4లక్షలను రూ. 5లక్షలకు పెంచాలని కోరుతూ ఈ నెల 18న రాష్ట్రంలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయ అధికారులకు అర్జీలు సమర్పించాలని సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు జయప్రదం చేసే కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ సమావేశంలో కార్యకర్తలకు సూచనలు చేశారు. అందుకు సంబంధించిన కరపత్రాలు, దరఖాస్తును బాధ్యతలకు అందజేశారు. సీపీఐ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుద్ది రమేష్ మాట్లాడుతూ కార్యకర్తలకు కర్తవ్యాలను వివరించారు. గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బాణావతు పెదబాలు నాయక్, పోతురాజు సాంబయ్య, పిల్లి వీరాస్వామి, చల్లా దాసు, వెంపటి యేసు, సోమయ్య, కారుమూరి రత్నకుమారి, బసవాని కుమారి, తదితరులు నవంబరు 18 కార్యక్రమ జయప్రదానికి వారి వారి ప్రాంతాలలో తీసుకునే చర్యలను వివరించారు.

చేనేతలను అన్ని విధాల ఆదుకుంటాం

కార్యక్రమం నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్‌కు పీఠబ్బాపి సభ్యులు, కూటమి నేతలు, కార్యకర్తలు మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. 17 ఏళ్ల క్రితం విజయవాడలో ప్రారంభమైన పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్.. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమల ద్వారా చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. పేద విద్యార్థులు, చేనేత కుటుంబాలకు దాదాపు మూడు కోట్లకు పైగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ మంగళగిరిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వీవర్స్ శాల ఏర్పాటు చేసి చేనేత కుటుంబాలకు అండగా నిలిచామన్నారు. చేనేత మహిళలకు పెద్దఎత్తున ఆధునిక రాట్నాలను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీడీపీ బోర్డుమెంబెర్ తమ్మిశెట్టి జానకిదేవి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, తాడేపల్లి పట్టణ రూరల్ అధ్యక్షులు వెంకట్రావు, అమరా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చేతివృత్తిదారులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీని మీడియాకు ఆదివారం పరిచయం చేశారు. ఈ మేరకు స్థానిక దాసరి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో శంకర్ మాట్లాడుతూ బీసీలు ఎక్కువ శాతం చేతివృత్తుల్లో ఉన్నారని వారిని ఆదుకోవటం కోసం బీసీ ఉపప్రణాళికను ఏర్పాటు చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా 56 కుల, చేతి వృత్తిదారులు కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్‌లను, పాలక వర్గాలను ఏర్పాటు చేసి ఒక్క పైసా నిధులు కేటాయించకుండా మోసం చేసి చేతివృత్తులను నిర్వీర్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం 50 సంవత్సరాలు నిండిన చేతివృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలన్నారు. వృత్తిదారులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీ సభ్యుల వివరాలు తెలియజేశారు. చేతివృత్తిదారుల సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా సమితి నూతన కార్యవర్గం: గౌరవాధ్యక్షుడుగా దోనేపూడి శంకర్, అధ్యక్షుడుగా తాడి పైడియ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడుగా బీవీ ఆంజనేయులు (విజయవాడ), ఉపాధ్యక్షులుగా మోకా దుర్గారావు (విజయవాడ), షేక్.నాగుల్‌మీరా (తిరువూరు), రాచాకుల

తాడిపైడియ్య, బి.వి.ఆంజనేయులు, బుద్ధారపు వెంకట్రావు

శ్రీనివాసరావు (విజయవాడ), కోరే వెంకప్పి(విజయవాడ), ముచ్చింతాల వెంకటేశ్వరరావు(ఏ.కొండూరు), తమ్మిశెట్టి పెద వెంకటేశ్వర్లు(విజయవాడ), ప్రధాన కార్యదర్శిగా బుద్ధారపు వెంకట్రావు(మైలవరం), సహాయ కార్యదర్శులుగా కొడాలి ఆనందరావు(విజయవాడ), జే.నాగబాబు(విజయవాడ రూరల్), ఉప్పె నరసింహారావు(విజయవాడ రూరల్), పత్తికాయల శివ(విజయవాడ రూరల్), కోశాధికారిగా వెంకట్రామయ్య(విజయవాడ), కమిటీ సభ్యులుగా పత్తికాయల శేఖర్, గుర్రం నరసింహారావు, తాళ్లూరి శేషగిరిరావు ఉన్నారు.

టీడీపీ సభ్యత్వం భవిష్యత్‌కు పునాది : పెమ్మసాని

పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని చెప్పారు. ఒక సభ్యత్వం కేవలం గుర్తింపు గానే కాక ఏదేని అవసరాల్లో బీమా కింద కూడా తోడ్పాటు అందిస్తుందని ఆయన గుర్తు చేశారు. మీతో పాటు మరికొందరికి కూడా ఈ సభ్యత్వం తీసుకునేలా సూచించాలని కోరారు. గత ఐదేళ్లలో రాక్షస పాలన ఎలా ఉంటుందో ప్రజలు చూశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు పూర్తి అయ్యేలోపే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్, రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, బీసీ నాయకులు నిమ్మల శేషయ్య, డిప్యూటీ మేయర్ సజీల, మైనార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కూటమి హయాంలో బంగారంగా ఇసుక

నిర్వహించారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సభకు పిడుగురాళ్ల పట్టణ పార్టీ కార్యదర్శి కృష్ణా నాయక్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హుస్సేన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసే ఆలోచన ఈ కూటమి ప్రభుత్వానికి కనుచూపు మేరలో కనిపించడం లేదని పేర్కొన్నారు. ఆర్ ఎస్ ఎస్, బీజేపీ చేస్తున్న కుట్రలో భాగంగానే దేశంలో హిందూత్వాన్ని రెచ్చగొడుతున్నట్లు విమర్శించారు. రాజకీయాల కోసమే వారంతా సనాతన ధర్మాన్ని గురించి మాట్లాడుతూ ముస్లింలు, క్రైస్తవులపై దాడులు చేస్తున్నట్లు ఆరోపించారు. వీటిని అరికట్టడానికి రానున్న రోజుల్లో ఆర్ ఎస్ ఎస్ ను ధీటుగా ఎదుర్కొనే సమయం ఆసన్నమైందన్నారు. సీపీఐ దాచేపల్లి మండల సెక్రటరీ, ఏఐటీయూసీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమెర వెంకట్రావు మాట్లాడుతూ ఈ నెల 16 న విజయవాడలో జరిగే బహిరంగ సభకు తరలివెళ్లామని పిలుపునిచ్చారు. ఈ నెల 18న విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా సచివాలయాలు, తహశీల్దార్ కార్యాలయాలు, విద్యుత్ ఉప కేంద్రాల వద్ద ఆందోళన కార్యక్రమాలు జరుప తలపెట్టినట్లు చెప్పారు. అదేవిధంగా 18 న ఏఐటీయూసీ మహాసభ నరసరావుపేటలో జరుగుతుందని తెలిపారు. ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి, సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, ఏఐవైఎఫ్ గురజాల నియోజక వర్గ కార్యదర్శి పత్తిపాటి వెంకట నాగరాజు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని కోరారు. ఉన్న శాఖల బలోపేతంతో పాటు అన్ని గ్రామాల్లో మరిన్ని శాఖలు ఏర్పాటు చేసి నూతన కమిటీలను వేయాలని సూచించారు. సీపీఐ సీనియర్ నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ మాట్లాడుతూ డిసెంబర్ 26 న జరిగే పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆ రోజు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుకుందామని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెరిగిన అవినీతికి వ్యతిరేకంగా కూడా పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. డిసెంబర్ 26 న గ్రామాల్లో ఉన్న కమ్యూనిస్టు పార్టీ పెద్దలను కూడా సన్మానించుకుందామని చెప్పారు. నాయకులు మురికిపూడి సర్వయ్య, యద్దల భాస్కర్, షేక్ గాలిసా, షేక్ మీరావలి, రాజశేఖర్, బాబూరావు, కోట్యూరి నరసింహారావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల కు చెందిన పార్టీ శ్రేణులు, మహిళలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో బాల్య శుక్లంపై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ: బాలల నేత్ర సంరక్షణా వారం పురస్కరించుకొని బాలల్లో కంటి వ్యాధులు, బాల్య శుక్లం వ్యాధులపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో నేత్ర సంరక్ష అవగాహనా నడక కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం విజయవాడలోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడి వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలోని నడక కార్యక్రమాన్ని పెనమలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె. వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయవాడ ఎల్వీపీఈఐ కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ కృష్ణ ప్రియ మాట్లాడుతూ పిల్లలలో అనేక కంటి వ్యాధులపట్ల సామాజిక అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వ్యవస్థ అంతటా బాలల నేత్ర సంరక్షణ అవగాహనా వారం నిర్వహిస్తున్నదన్నారు. బాల్య శుక్లాలు, పిల్లల చూపుపై వాటి ప్రభావం, త్వరిత గుర్తింపు, చికిత్స ప్రాధాన్యతపట్ల అవగాహన పెంచడం సత్వర వైద్య సలహా పొందడానికి తల్లితండ్రులను ప్రోత్సహించడం ఈ నడక లక్ష్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బాలలు వారి తల్లిదండ్రులు బాల్య శుక్లాలపై అవగాహన కలిగించడానికి ప్లకార్డులు పట్టుకుని నడకలో పాల్గొన్నారు.

21-23 తేదీల్లో హైదరాబాద్‌లో ఇన్సెన్స్ మీడియా 9వ అంతర్జాతీయ అగర్బత్తి అండ్ పెర్ఫ్యూమ్ ఎక్స్‌పో

విశాలాంధ్ర-విజయవాడ: ఇన్సెన్స్ మీడియా తన 9వ అంతర్జాతీయ అగర్బత్తి అండ్ పెర్ఫ్యూమ్ ఎక్స్‌పో 2024, నవంబర్ 21 నుండి 23, 2024 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుందని ప్రకటించింది. ఈ కార్యక్రమంలో 100,000 చదరపు అడుగుల ఎగ్జిబిషన్ స్థలం ఉంటుంది. ఈ పరిశ్రమకు చెందిన అంతటా 200 కంటే ఎక్కువ ఎగ్జిబిటర్లు, కంపెనీలు ఈ ప్రదర్శనలో పాల్గొననున్నాయి. ఈ మూడు రోజుల ఎక్స్‌పో అపరిమిత వ్యాపార అవకాశాలను అందిస్తుంది. భారతదేశం, విదేశాల నుండి 10,000o వాణిజ్య సందర్శకులను ఆకర్షిస్తుంది. ధూపం, పరిమళ ద్రవ్యాలు,సంబంధిత ఉత్పత్తుల రంగాలలో పరిశ్రమ అగ్రగామి సంస్థలు, ఆవిష్కర్తలు తాజా పోకడలు, నూతన పరిణామాలను ప్రదర్శించడానికి సమావేశమవుతారు. ప్రముఖ స్పాన్సర్లు ఈ కార్యక్రమానికి మద్దతు ప్రకటించాయి. జీటీ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (చెన్నై)తో టైటిల్ స్పాన్సర్‌గా, ఎఎఫ్ఎఫ్ అరోమాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (కోల్‌కతా) ప్రధాన స్పాన్సర్‌గా ఉన్నాయి. అదనపు సహ-స్పాన్సర్లలో బాలాజీ అగర్బత్తి, లక్ష్మి ప్రొడక్ట్స్, శ్రీ ట్రేడింగ్, అంబికా అగర్బత్తి, బిగ్ సఫారి, వర్షా అగరబత్తి మొదలైన ప్రముఖ అగర్బత్తి వ్యాపార సంస్థలు, కీలక బ్రాండ్లు ఉన్నాయి. ఈ ప్రదర్శనకు 10 దేశాల నుండి వాణిజ్య సందర్శకులు వస్తారని భావిస్తున్నారు. ఈ 3 రోజుల మెగా షోలో తాజా అగర్బత్తి, పెర్ఫ్యూమరీ మెషీన్లు, అగరబత్తి, అత్తర్ బ్రాండ్లు, పెర్ఫ్యూమరీ కంపెనీలు, భారతదేశం, విదేశాల నుండి ముడిసరుకు సరఫరాదారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు.

ప్రి రిపబ్లిక్ డే పెరేడ్‌కు ఎంపికైన ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్

విశాలాంధ్ర-విజయవాడ: ఈ నెల 12 నుండి 21వ తేది వరకు జరిగే ప్రి రిపబ్లిక్ డే పెరేడ్‌కు ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కొల్లేటి రమేష్ ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్ఎస్ కంటింజెంట్ లీడర్ గా ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ ఉత్తర్వులు పంపారని పేర్కొన్నారు. ఈ సంవత్సరం జరిగే ప్రి రిపబ్లిక్ డే పెరేడ్, మహారాష్ట్రలోని జెల్గాన్ లో ఉన్న నార్త్ మహారాష్ట్ర యూనివర్సిటీలో ఈనెల 12 నుండి 21 వరకు జరిగే ప్రి రిపబ్లిక్ డే పెరేడ్ కు రాష్ట్రం నుంచి ఎన్ఎస్ఎస్ మేల్ కంటింజెంట్ లీడర్ గా డాక్టర్ కొల్లేటి రమేష్ నియమితులయ్యారు.

అలలతో ఆటలొద్దు ప్రమాదం పొంచి ఉంది

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కార్తీక మాసం ఆరంభంతో మచిలీపట్నం సముద్ర తీరప్రాంతంలో సందడి మొదలైంది. యువతీ, యువకులు సముద్రతీరాల వైపు ఉత్సాహంగా వస్తున్నారు. కుటుంబ సభ్యులందరూ తగు జాగ్రత్తలు పాటిస్తే తీరప్రాంతంలో ఆహ్లాదాన్ని పొందవచ్చని, ఈ క్రమంలో చిన్న చిన్న పొరపాట్లు వలన ప్రమాదాలు పొంచివుండే అవకాశం ఉందని మెరైన్ సీఐ కె. వంశీకృష్ణ తెలిపారు. ఆదివారం వచ్చిన ప్రజలకు ఆయన పిల్లలపట్ల తగు జాగ్రత్త వహించాలని తల్లితండ్రులు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. తీర ప్రాంత పరిస్థితులను స్థానిక పోలీసులను, మెరైన్ పోలీసులను అడిగి తెలుసుకోవాలని, నీటిలోతు, అలల ఉధృతిపై అవగాహన కలిగి ఉండాలని, తల్లితండ్రులు, పెద్దవారు పిల్లలను నడుముకు మించి లోతుకు వెళ్ళకుండా హెచ్చరించాలన్నారు. సెల్ఫీలు తీసుకునే సమయంలో అలల ఉధృతిని గమనించి ఫోటోలు దిగాలని బీచ్‌కు వచ్చే ముందు తగిన ఆహారం తీసుకొని రావాలని, లేకుంటే కళ్లు తిరిగి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. మద్యం మరియు మాదకద్రవ్యాలు సేవించి ఎట్టి పరిస్థితుల్లో బీచ్‌కు రాకూడదని, ఉప్పునీటి కారణం గా మత్తు ఎక్కువై స్పృహకోల్పోయే ప్రమాదం ఉందన్నారు. సముద్రం మరియు నదులు కలిసే సంగమ ప్రాంతాలకు మరియు కోతకు గురైన తీరప్రాంతానికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని, యువతీ యువకులు మరియు ప్రేమ జంటలు జన సంచారం లేని బీచ్‌ల వద్దకు అసలు వెళ్ళవద్దని, అక్కడ మీ ధన మాన ప్రాణాలు దోచుకొనే దోపిడి దొంగలు ఉండే అవకాశం ఉందన్నారు. మీ విలువైన వస్తువులు, సెల్‌ఫోన్లు ను భద్రంగా మీవద్ద ఉంచుకోవాలని, గుర్తు తెలియని వ్యక్తులకు లేదా వాహనాల్లో గాని, వాహన డిక్కీల్లో ఉంచడం వలన చోరీకి గురయ్యే అవకాశాలున్నాయన్నారు. ఈ జాగ్రత్తలు పాటించి ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా ఆహ్లాదంగా పిక్నిక్‌ను ఎంజాయ్ చేసి సంతోషంగా తిరిగి క్షేమంగా తమ తమ గృహాలకు చేరుకోవాలని గిలకలదిండి మెరైన్ పోలీస్ స్టేషన్ సిఐ కె. వంశీకృష్ణ తెలిపారు.

సీపీఐ సభ్యుడు గోపాలరావు మృతి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కాజలో కమ్యునిష్టుపార్టీకార్యకర్త, చేనేత కార్మికుడు, పోలన గోపాలరావు(53) ఆదివారం మృతిచెందాడు. ఆయన మృతదేహంపై అరుణ పతాకాన్ని కప్పి కమ్యునిస్టుసభ్యులు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనకు భార్య మంగమ్మ ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాస రావు, సహాయ కార్యదర్శి చందోలు నాగేశ్వరరావు, నియోజకవర్గ ప్రత్యేక ఆహ్వానితులు జిల్లా చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు కోదాటి నారాయణరావు, కాజ శాఖా కార్యదర్శి నందం వేంకటేశ్వరరావు, సభ్యులు చేనేత కార్మికులు కోదాటి కనక దుర్గారావు, గౌరి సత్యప్రసాద్, కోదాటి వెంకటేశ్వర రావు, నందం వెంకటశ్రీనివాసరావు, కోదాటి ఈశ్వరప్రసాదు, పంచల మోహనరావు, చిరందాసు సత్యనారాయణ కొర్నిపాటి శ్రీనివాస రావు, నందం శ్రీనివాసరావు తదితరులు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర- కంచికచర్ల: పేకాట ఆడే వారిపై చేసి నలుగురుని పట్టుకున్న ఘటన కంచికచర్ల శివారులో ఆదివారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం కంచికచర్ల శివారులో పేకాట కోతముక్క ఆడుతుండగా నలుగురు వ్యక్తులు పట్టుకొని వారి వద్ద రూ.4700 సీజ్ చేసి వారిపై స్థానిక ఎస్ఐ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రమాదవశాత్తు కాల్వలో పడి బాలుడు మృతి

విశాలాంధ్ర-పమిడిముక్కల: వీరంకిలాకు వద్ద బందరు కాలువ నుండి విడి కోసూరు వేళ్ళే కాలువ గట్టు పై ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కాలువలో పడి మల్లా గౌతమ్(5) మృతి చెందినట్లు ఎస్ఐ బి.శ్రీను తెలిపారు. మల్లా గోపికృష్ణ కుటుంబం బందరు కాలువ గట్టు పై నివాసం వుంటూ చేపలు వ్యాపార చేసుకుంటాడని ఆదివారం మల్లా గౌతమ్ (5) ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడని తెలిపారు.తల్లి విజయ లక్ష్మి రోదన అక్కడకు ప్రజలకి కంట తడి పెట్టించింది. గౌతమ్ మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు.

పద్మశాలిసంఘు 29వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి లో శ్రీ భద్రావతిసమేతభావనా ఋషిపద్మశాలిసంఘు29వ వార్షికోత్సవ వేడుకలు పెదసనగల్లురోడ్డులోని సచివాలయం సమీపంలోనే వారి స్థలంలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. కూచిపూడి, పెదపూడి, పెడసనగల్లు, భట్లపెనుమర్రు, మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఆసామాజికకుటుంబసభ్యులు 300 మందికి పైగా పాల్గొనగా సత్యనారాయణ స్వామికి, భావన రుషి, కార్తీక దామోదరునికిప్రత్యేకపూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కార్తీకవనసమారాధన నిర్వహించిన ప్రాంగణంలో పిల్లలు ఆటపాటలతో గడపగా పెద్దలు కుశల ప్రశ్నలతో కాలక్షేపం చేశారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షుడు కొండవీటి అమరబాలేశ్వరరావు, ఉపాధ్యక్షుడు చెరుకు శ్రీనివాసరావు,కార్యదర్శి కౌతవరపుసుబ్బారావు, కోశాధికారి కాటూరి శ్రీకాంత్, సభ్యులుతుమ్మలచర్ల శేషకుమార్, చెరుకు వెంకట లక్ష్మయ్య,చెరుకునాగబాబు, చెరుకు గోపి, బండారు రవి, తుమ్మాఈశ్వరరావు, మునగాల వెంకట దుర్గారావు నిర్వహించగా ముఖ్య అతిథులుగా అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు అందె జగదీష్, కూచిపూడి గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి ఆ అతిదులుగాపాల్గొన్నారు.

మెరుగైన సమాజానికి సృజనాత్మకత అవసరం

కేరళ మార్క్స్ సర్కిల్ నేత బిపిన్ బలరామ్

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): మెరుగైన సమాజానికి సృజనాత్మక ఆచరణ అవసరమని కేరళ మార్క్స్ సర్కిల్ నేత బిపిన్ బలరామ్ అన్నారు. న్యూ సోషలిస్ట్ ప్రాక్సిస్ అధ్వర్యంలో రష్యా సోషలిస్టు విప్లవ వార్షికోత్సవం, లెనిన్ శతవర్ధంతి సందర్భంగా ప్రెస్ క్లబ్‌లో జరిగిన సదస్సుకు ఆర్.రఘు అధ్యక్షత వహించారు. బలరామ్ మాట్లాడుతూ దోపిడీ లేని సమాజాన్ని నిర్మించగలిగిన సిద్ధాంతాన్ని మార్క్స్, ఎంగెల్స్ రూపొందించారన్నారు. ఆచరణలో ఇటువంటి సమాజ నిర్మాణాన్ని నిజం చేసిన మొదటి వ్యక్తి లెనిన్ అని అన్నారు. మార్క్స్ చెప్పిన భావాలను వల్లె వేయకుండా మారుతున్న పరిస్థితులను మార్క్సిజం వెలుగులో సరిగ్గా విశ్లేషించి, ఆ ఫలితాలను సృజనాత్మకంగా ఆచరణలో పెట్టాలన్నారు. విప్లవ లక్ష్యాన్ని ఏనాడూ వదలకపోవడం లెనినిజం ప్రత్యేకతగా చెప్పారు. ఏదన్నా సమస్య/వైఫల్యం ఎదురైనప్పుడు నిజమైన శాస్త్రీయ పద్ధతిలో సిద్ధాంత మూలాలలోకి వెళ్లి అర్థం చేసుకోవాల్సిన అవసరాన్ని లెనిన్ కృషి వివరిస్తుందని బలరామ్ అన్నారు. జయప్రకాష్ మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న సమస్యలు అర్థం చేసుకోవడానికి లెనిన్ నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం భారత కమ్యూనిస్టులకు ఉందన్నారు. లెనిన్ రష్యన్ సమాజాన్ని అధ్యయనం చేసి అందులో జరిగిన పెట్టుబడిదారీ అభివృద్ధిని అర్థం చేసుకున్నట్టే... మారిన పరిస్థితులను సరిగ్గా అర్థం చేసుకోవాలన్నారు. వర్గపోరాట లక్ష్యం శ్రామికవర్గ నియతృత్వంగా ఉన్నప్పుడే అది నిజమైన మార్క్సిస్టు కార్యాచరణ అవుతుందన్నారు. విప్లవాన్ని విజయవంతానికి నూతన లెనినిస్టు పార్టీ అవసరమని జయప్రకాష్ చెప్పారు. డా.ఎస్.సురేష్ మాట్లాడుతూ త్యాగం, రాజీలేని పోరాటం లెనిన్ జీవితంలో ముఖ్యమైన భాగాలన్నారు. రష్యాలో సోషలిస్టు ఉద్యమం ములుపులో ఉన్న ప్రతీసారి లెనిన్ తన సైద్ధాంతిక పోరాటం ద్వారానే బోల్షివిక్ పార్టీని, రష్యా విప్లవాన్ని సరైన దిశలో నడపగలిగారన్నారు. పార్టీ నిర్మాణం గురించి మెన్షివిక్కులతో చేసిన పోరాటం వామపక్ష అతివాదులకు వ్యతిరేకంగా చేసిన పోరాటం, బెర్న్‌స్టీన్ నాయకత్వంలో యూరోపియన్ సోషలిస్ట్ ఉద్యమంలో ముందుకు వచ్చిన రివిజనిజానికి వ్యతిరేకంగా లెనిన్ సైద్ధాంతిక పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం మార్క్సిస్టు సైద్ధాంతిక చర్చ జరిపారు. గ్రంథాలతో ఏర్పాటు చేసిన బుక్ ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో వామపక్ష, ఎన్ఎస్‌పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ అధ్యాపకునిగా 'ప్రసాద శాస్త్రి'

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణాజిల్లాలోని మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు కే ఏ వి ఎస్ వి ప్రసాద్ శాస్త్రి "రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకులు-2024"గా ఎంపికయ్యారు. ఆయన సోమవారం విజయవాడలోనే ఏ వన్ కన్వెన్షన్ సెంటర్లో సీఎం నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా మంత్రి నారా లోకేష్ సమక్షంలో అవార్డు తీసుకొనున్నానని ఆయన తెలిపారు. ఆయన ఈ కళాశాలకు 2023 డిసెంబర్లో ప్రధానాచార్యులుగా బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందుగా తాడేపల్లిలోనిబోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ జాయింట్ సెక్రెటరీ,(ఎకడమిక్), జాయింట్ సెక్రెటరీ (ఎగ్జామినేషన్)కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, ఎకడమిక్ సెక్రెటరీ గా విధులు నిర్వహించారు. కాగా గతంలో ఈ కళాశాలలో ప్రధాన ఆచార్యులుగా పనిచేసిన వేదాంతంగోపాలచార్యులు, మేరుగుసంపూర్ణరావు, పెదపూడి రవికుమార్, అధ్యాపకులుగా పనిచేసిన ఎన్ శ్రీనివాస్ (జువాలజీ), వేమూరి శివ నాగేశ్వరరావు (లెక్కలు) సైతం రాష్ట్రస్థాయి ఉద్యమ అధ్యాపకులుగా అవార్డు తీసుకున్నారు. అవార్డు తీసుకోనున్నప్రసాదశాస్త్రిని అధ్యాపకులు అభినందించారు.

మొవ్వపాలెంలో కోటి దీపోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : కార్తీక మాస శుక్ల దశమి ఆదివారం రాత్రి కృష్ణా జిల్లాలోని మొవ్వపాలెంలో శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో దేవాలయ పాలకమండలి పర్యవేక్షణలో అర్చకులు ఆధ్వర్యంలో భక్తులు కోటి దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్నుల పండుగ జరిగిన ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల తరలి వచ్చారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-మోపిదేవి : శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి భక్తులు పోటెట్టారు. ఆదివారం తెల్లవారు జామునుంచి సుదూర ప్రాంతాలనుంచి భక్తులు క్యూ లైన్ లలో బారులు తీరారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోయడానికి, శ్రీ స్వామి, శ్రీ అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు గంటల తరబడి క్యూ లైన్ లలో వేచియున్నారు. ఆలయ ప్రాంగణంలోని నాగవల్లీ వృక్షం వద్ద మహిళా భక్తులు ముడుపులు కట్టి, మొక్కులు మొక్కుకున్నారు. అన్నదానం ఎదురుగా దేవస్థానం తరపున కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దీపారాధనలు చేసుకొనుటకు ఏర్పాటు చేసిన ప్రదేశంలో పెద్ద సంఖ్యలో దంపతులు దీపారాధనలు చేశారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు తన సిబ్బందితో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. క్యూ లైన్ లో వేచి ఉన్న భక్తులకు దేవస్థానం తరపున నీడ కోసం షామియానాలు ఏర్పాటు చేయడంతో పాటు%అ%దాహర్తిని తీర్చడానికి మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేశారు. మోపిదేవి ఎస్ఐ వై వీర వెంకట సత్యనారాయణ తమ సిబ్బందితో పరిచయక బందోబస్తు ఏర్పాటు చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. డిప్యూటీ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు ఆలయ ప్రాంగణంలో తిరుగుతూ, ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు విజయవాడ

O.S.No. 584/2023

Between :
Union Bank of India, Seetarampuram, Vijayawada. Rep by its A.O. ..Applicant
And
Tummala Padma,
Prop : HASH ON FIRE ..Defendants
Vijayawada
To
Mrs. Tummala Padma, W/o. T. Sainadh,
Prop : M/s. Hash on Fire,
D.No. 59-11-10/1, Main Road,
Gayatri Nagar, Beside LEPL Office,
Vijayawada - 520008, NTR District.

పైనంబరు గల దావాలో ప్రతివాది అయిన మీరు నోటీసు నిమిత్తం 27-11-2024 వ తేదీన పై కోర్టువారు వాయిదా వేసినారు. కావున సదరు తేదీన మీరు గానీ, మీ తరపున ప్లీడరు గారు గానీ పైన తెలిపిన కోర్టు వారి ముందు 27-11-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టులో హాజరై తగిన ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు పై నంబరు దావాలో విచారించగరని ఇందు మూలంగా తెలియ జేయడమైనది.

(By order of the above Court)
ఇట్లు,
M.D. Prabhakar, M.Com; LL.M.,
Advocate
D.No. 31-16-30, Bullemma Veedhi,
Machavaram, Vijayawada - 520004.
Cell : 9290055959
e-mail:advdurgaprabhakar@gmail.com

రెండవ పంటకు అనుమతివ్వాలి : ఎంపీపీ చినబాబు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- సముద్రతీరప్రాంత రైతులకు రెండవ (రబీ) వరి పంటకు ప్రభుత్వం అనుమతులివ్వాలని బంటుమిల్లి ఎంపీపీ వెలివెల తారా శశి జ్యోత్స్న కృష్ణ (చినబాబు) విజ్ఞప్తి చేశారు. రబీ పంటకు ప్రభుత్వం అనుమతులివ్వాలంటూ రైతులు చేస్తున్న నిరసన దీక్షలు ఆదివారం రెండవరోజుకు చేరుకున్నాయి. రైతులు తలపెట్టిన నిరసన దీక్షకు ఎంపీపీ వెలివెల చినబాబు దీక్ష శిబిరం వద్దకు వెళ్లి రైతులకు మద్దతు తెలిపి మాట్లాడుతూ సముద్రతీరప్రాంతమైన బంటుమిల్లి, కృత్తివెన్ను మండలంలోని రైతులు ప్రతి సంవత్సరం ఒక్క సార్వ వరిపంటతో సరిపెట్టుకుని దిగుబడులు రాక అప్పులపాలై కొంతమంది రైతులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయన్నారు.

ప్రభుత్వం రబీ పంటకు అనుమతులిస్తే ఆ పంటకు దిగుబడులు వస్తాయి, రైతులు కొంతమేర నష్టాలపాలు కాకుండ ఉంటారన్నారు. బంటుమిల్లి, కృత్తివెన్ను మండలలలో ఎటువంటి పరిశ్రమలు లేవని, చిన్నలు పెద్దలు వ్యవసాయం మీదే ఆధారపడవలసిన దౌర్భాగ్య దుస్థితి దాపరించిందన్నారు .ప్రభుత్వం ఒక్క పంటకు మాత్రమే అనుమతులు ఇవ్వడం వల్ల రెండవ పంట లేక పొలాలలో ఉప్పు శాతం పెరిగిపోయి మరల సంవత్సరానికి పంటలు పండే ఆస్కారంలేక రైతులు నష్టాల బారినపడి కష్టాలు అనుభవి స్తున్నారన్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఎన్నికల ముందు బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల రైతులకు రెండు పంటలు పండేవిధంగా ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకువస్తానని హామీనిచ్చారని గుర్తుచే శారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులతో రైతులు ఎదుర్కొంటున్న దుర్భర దుస్థిని వివరించి రెండవ పంటకు అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల నాగేశ్వరరావు, గౌరిశెట్టి నాగేశ్వరరావు, రెండుమండలాల రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

'ఈవీఈ' ఆధ్వర్యంలో కార్తీకమాస పూజలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : కార్తీకమాసాన్ని పురస్కరించుకుని విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో ఈడా వేదాద్రి ఇంజనీర్స్ (ఈవీఈ) సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం వన సమారాధన కార్యక్రమం జరిగింది. తాడేపల్లిలో పోలవరం కుడి ప్రధాన కాల్వ పక్కనే ఉన్న మామిడి తోటలో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజలకు కుల మతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మామిడి తోటలో వేద పండితులు, వైఖానస ఆగమ ప్రవర జ్యోతిష్యపరాసర శ్రీమాన్ పెద్దపూడి రఘురామాచార్యులు పర్యవేక్షణలో పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఈవీఈ సంస్థ చైర్మన్ ఈడా వేదాద్రి దంపతులు శివలింగానికి పాలాభిషేకం చేసి పూజలను ప్రారంభించారు. ఈ సందర్భంగా 108 కలశాలతో గంగా పార్వతి సమేత శివునికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని వైభవనోపేతంగా నిర్వహించారు. అనంతరం కన్యారణం, పాద ప్రక్షాళన, మధుపర్క సమర్పణ, సముహూర్తము, కన్యాదనం, మాంగల్యధారణ, ముత్యాల తలంబ్రాలు, మాల మార్పిడి, నీరాజన మంత్ర పుష్పమహాశీర్వచన కార్యక్రమాలను నిర్వహించారు. అంతకుముందు 108 కలశాల పూజలో 50కిపైగా దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులు కార్తీకమాసంలో ఆచరించాల్సిన విధానాలు, పూజలు, వ్రతాల గురించి భక్తులకు వివరించారు. అనంతరం మామిడితోటలో సహపంక్తి భోజనాలు నిర్వహించారు.

కోన పరిసర ప్రాంతంలో మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : స్థానిక మచిలీపట్నం శివారులోని కోన మరియు పరిసర ప్రాంత ప్రజలకు అశ్విని హాస్పటల్ సౌజన్యంతో డా. తుంగల పవన్ కుమార్,(ఎం ఎస్ జనరల్ సర్జన్), డా. పుషడపు జాహ్నవి ఎండి పీడియాట్రిక్స్ (చిన్న పిల్లల వైద్య నిపుణులు) ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు.

అనంతరం డా. పవన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మచిలీపట్నం బుట్టాయిపేటలోని అశ్విని హాస్పటల్ నుండు పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా వైద్యం అందిస్తారని తెలిపారు. డా. జాహ్నవి మాట్లాడుతూ బందరు మండలంలోని అన్ని గ్రామాల్లోని పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా చిన్నపిల్లలకు వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కోన గ్రామ పరిసర ప్రాంత వాసులు, ఆర్ ఎం పిలు తదితరులు పాల్గొన్నారు.

కొండలమ్మ దర్శనానికి వేలాదిగా భక్తులు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: వేమవరంలోని కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఆదివారం సందర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 10,000 మంది భక్తులు దర్శించుకొన్నారని అమ్మవారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. అలాగే అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొన్నారని ఆయన తెలిపారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు మరియు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. అలాగే మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ ఎం. ప్రసాద్ శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఈవో ఆకుల కొండలరావు శ్రీ అమ్మవారి శేష వస్త్రముతో సత్కరించారు.

శిథిలావస్థకు చేరిన వంతెన

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని మహేశ్వర పురం గ్రామం గురువిందగుంట గ్రామం మధ్యలో పాత లింగవరం కాలువపై ఉన్న వంతెన గోడలు పడిపోతున్నాయి. వంతెన కింది భాగం బీటలు ఇచ్చి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నదని, వంతెన గోడలపై చెట్లు కూడా మొలిసి గోడలు పడుతున్నాయని వాహనదారులు బాటచారులు ఆందోళన చెందుతున్నారు. పెదపారుపూడి మండల కేంద్రానికి మోపర్రు మారుమూల గ్రామం నుండి సోమవరప్పాడు, నాగపురం, దోసపాడు, తమ్మలంపాడు, పాములపాడు, దూళ్లవానిగూడెం, మహేశ్వరపురం, గురువిందగుంట మీదుగా మండల కేంద్రానికి వచ్చే మార్గం ఒకే ఒక్క మార్గం అయినందున సంబంధిత ప్రభుత్వ అధికారులు ప్రత్యక్షంగా వచ్చి పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

ఓటరు నమోదుకు కొరవడినస్పందన

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామాలలో ఓటుహక్కు నమోదు కార్యక్రమానికి ఎన్నికల కమిషన్ మరొక్కసారి కల్పించిన అవకాశం కు కూడా స్పందన కొరవడింది. వచ్చే ఏడాదిజనవరికి 18 సంవత్సరాల నిండే యువత ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. మొవ్వ మండలంలో గల 54 పోలింగ్ కేంద్రాలలో అరకొరగా ఓటు నమోదు కు దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం!

15 నుంచి యల్లాజోశ్యుల నృత్యోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : నాట్య కళాతపస్వి యల్లాజోశ్యుల రామకృష్ణ నృత్యోత్సవాలు ఈనెల 15వ తేదీ శుక్రవారం నుంచి 17వ తేదీ ఆదివారం వరకు ఘంటసాల సంగీత నృత్య కళాశాల కళావేదికపై జరుగుతాయని నేతి విద్యాసాగర్, నాట్యాచారిణి అనురాధలు తెలిపారు. శ్రీ కనకదుర్గ నృత్య మందిర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 15వ తేదీ మొదటి రోజు వినాయక చవితి, 16వ తేదీ రెండవ రోజు అన్నమయ్య కృష్ణతత్వం, మూడవరోజు 17వ తేదీ స్వామియే శరణమయ్యప్ప నృత్య రూపకములు సాయంత్రం 6 గంటలకు ప్రదర్శితమవుతాయని తెలిపారు.

కపిలేశ్వరపురంలో ఆంజనేయునికి సహస్రామార్చన

విశాలాంధ్ర-పమిడిముక్కల: కపిలేశ్వరపురంలోని శ్రీరఘనాయక ఆంజనేయస్వామి ఆలయం లో అభిషేకం తమలపాకులతో సహస్రనా మార్చాన ఘనంగా నిర్వహించారు. ఆదివారం శ్రీ ఆంజనేయ స్వామి కి అభిషేకం తమలపాకులతో సహస్రనా మార్చాన అనంతరం గుంటూరు జిల్లా వల్లభాపురం కి చెందిన భక్త బృందం తో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణము చేశారు. వేదాంతం విఖనసాచార్యులు మరియు ఆలయ అర్చకులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

అంగలకుదురులో ది కాకతీయ కో-ఆపరేటివ్ సొసైటి నూతన భవన ప్రారంభం

విశాలాంధ్ర, తెనాలి : ప్రజలలో నమ్మకాన్ని పొంది డిపాజిట్లు అతి మొత్తంలో సేకరించి పలువురికి వివిధ రకాల రుణాలను అందజేసి విజయవంతంగా దినదినాభివృద్ధి చెందుతూ అనేక బ్రాంచిలతో విస్తరించిన ది కాకతీయ కో-ఆపరేటివ్ సొసైటి మొదటి బ్రాంచి అయిన అంగలకుదురులో స్వంత నూతన భవనాన్ని ఆదివారం సొసైటి చైర్మన్ దావులూరి లక్ష్మీకాంతారావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సొసైటి వ్యవస్థాపక చైర్మన్ అయిన స్వర్గీయ దావులూరి సోమశేఖరరావును స్మరించుకుని నివాళులర్పించారు. అంగలకుదురు మొదటి బ్రాంచ్ కాగా సొసైటికి ఉన్న 5వ స్వంత భవనమును నేడు ఏర్పాటుచేయడం జరిగిందని చెప్పారు. 10 బ్రాంచీలలో సుమారు 70 మంది సిబ్బందికి ఉపాధికి కల్పించామన్నారు. డిపాజిట్లను సేకరించడంలో గాని, రుణాలను అందజేయడంలో గాని ఇబ్బందులు లేకుండా పనిచేసే ప్రజల నమ్మకాన్ని చూరగొన్నామన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధమే లక్ష్యం

విశాలాంధ్ర-చల్లపల్లి : సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అమలు తమ లక్ష్యమని స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ అన్నారు. ఆదివారం అమెరికా నుంచి విచ్చేసిన మారథాన్ రన్నర్, స్వచ్ఛ సుందర చల్లపల్లి బ్రాండ్ అంబాసిడర్, ఎన్ఆర్ఐ నాదెళ్ల సురేష్ స్వచ్ఛ సుందర చల్లపల్లి నినాదంతో చల్లపల్లి - మచిలీపట్నం మారథాన్ రన్ నిర్వహించారు. ఆయన వెంట స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ - డాక్టర్ టీ.పద్మావతి, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, స్వచ్ఛ కార్యకర్తలు పాదయాత్ర చేశారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం స్ఫూర్తి చాటి చెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. మార్గమధ్యలో తాతినేని వెంకటరమణ సహకారంతో మచిలీపట్నం - చల్లపల్లి హైవే మార్గంలో ఎస్ఎన్ గొల్లపాలెం దగ్గరలో హైవే పక్కన ఒక్కొకటి పది అడుగుల ఎత్తు కలిగిన 89 పొగడ మొక్కలు, ఎనిమిది రేల మొక్కలు, మూడు స్పేతోడియా మొక్కలు మొత్తంగా వంద మొక్కలు నాటారు. మచిలీపట్నం చేరగానే స్వచ్ఛ బృందానికి అక్కడి పెద్దలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలో డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ పదేళ్లుగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సుందర కార్యక్రమం ఫలితంగా చల్లపల్లిలో ఓడీఎఫ్ సాకారమైందని, గ్రామ రూపురేఖలు సమూలంగా మార్చామన్నారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, శాంతా బయోటెక్ చైర్మన్ డాక్టర్ కే.వరప్రసాదరెడ్డి, కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఏవీ గురవారెడ్డి, అమెరికా

మారథాన్ రన్నర్ నాదెళ్ల సురేష్ విశేష ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. పదేళ్లుగా ఎంతోమంది స్వచ్ఛ కార్యకర్తలు తమ విలువైన సమయాన్ని, శ్రమను వెచ్చించి చల్లపల్లి గ్రామ పరిశుభ్రత, సుందరీకరణకు కృషి చేస్తున్నారని తెలిపారు. స్వచ్ఛ భారత్ లక్ష్య సాధన కోసం ప్రతి గ్రామంలో, పట్టణంలో ఒక స్వచ్ఛంద సేవా బృందం తమ సమయం, శ్రమ, జ్ఞానాన్ని, ధనాన్ని వెచ్చించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్, ఫ్లెక్సీ బ్యానర్ల నిషేధం సాధించాలన్నారు. ప్లాస్టిక్ క్యారీబ్యాగులు, ఫ్లెక్సీల నిషేధం అమలుతో పాటు ప్రతి ఒక్కరూ చెత్త విభజన పట్ల అవగాహన పెంచుకోవటం ద్వారా స్వచ్ఛ భారత్ సాధన దిశగా పయనించాలని కోరారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు, పద్మావతి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరపాలక సంస్థ ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు జీఎంసీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని జీఎంసీ ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంను స్థానిక వాకర్స్, జీఎంసీ అధికారులతో కలిసి కమిషనర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియంను క్రీడల హబ్‌గా, ఉదయం సాయంత్రం వాకింగ్ చేసుకునే వారికి ఆహ్లాదంగా, సమగ్ర మౌలిక వసతుల కేంద్రంగా తీర్చిదిద్దడానికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. టేబుల్ టెన్నిస్, షటిల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్ట్‌లను, పురుషుల, మహిళల జిమ్‌లను పరిశీలించి, ప్రతి రోజు ఆయా క్రీడలకు ఎంత మంది వస్తున్నారు, స్టేడియం సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేడియంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కొన్ని చోట్ల స్లాబ్ పెచ్చులు ఊడిందని, గోడలు బీటలు వచ్చాయని, వాటిని వెంటనే మరమత్తు చేయాలన్నారు. జిమ్‌లో ఆధునాతన ఎక్విప్మెంట్ ఏర్పాటుకు, బ్యాడ్మింటన్ గ్రౌండ్‌లో లైట్లు, ఇతర అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. పర్యటనలో ఎస్ఈ నాగమల్లేశ్వర రావు, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, ఈఈ కోటేశ్వరరావు, డీఈఈ రమేష్, ఏఈ చైతన్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి బాబు తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్యా ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం దూరవిద్య కేంద్రం ఈ నెల 9న శనివారం నిర్వహించిన ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశపరీక్ష ఫలితాలు ఆదివారం విడుదల అయ్యాయి. ఈ మేరకు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, పరీక్షల కో-ఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్‌లు ఫలితాలను విడుదల చేశారు. ఈ ప్రవేశపరీక్షకు 201 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 188 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో 184 మంది విద్యార్థులు అర్హత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలు నవంబర్ 15తో ముగుస్తాయని తెలిపారు. ప్రవేశపరీక్షలో అర్హులైన వారి జాబితాను దూరవిద్య కేంద్రం వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. అలాగే ఏపీ ఐసెట్ 2024లో అర్హత సాధించిన విద్యార్థులు కూడా ఈ ప్రవేశాలకు నేరుగా అర్హులని తెలియజేసారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల సమన్వయకర్తలకు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణవేణి, సూపరింటెండెంట్ నేలపాటి నాగేశ్వరరావు, ప్రోగ్రామర్ మోహన్, అకాడమిక్ కౌన్సిలర్లకు డైరెక్టర్ వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ రామచంద్రన్‌లు అభినందించారు.

వజ్రబాబుకు అభినందనలు తెలిపిన వైసీపీ నాయకులు



విశాలాంధ్ర- తుళ్లూరు : తాడికొండ నియోజక వర్గ సమన్వయకర్తగా నియమితులైన వనమా బాలవజ్ర బాబు(డైమండ్ బాబు)ను మండల వైసీపీ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషగిరిరావు, గంజిమాల కోటేశ్వరరావు, ఆరేపల్లి జోజి, కొప్పుల అంద్రెప్ప, తంబి, సరిగల శ్రీను బాలవజ్ర బాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. వైసీపీకి పూర్వవైభవం తీసుకొచ్చే కృషిలో తామంతా భాగస్వాములవుతామని చెప్పారు.

విజ్ఞాన్ స్కూల్ పూర్వ ఉపాధ్యాయుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆనాటి జ్ఞాపకాలు నుంచి నేటి కుటుంబ పరిస్థితుల వరకు పలకరింపులు... పులకరింతలతో చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ పూర్వ ఉపాధ్యాయుల సందడికి వేదిక య్యింది. విజ్ఞాన్ హైస్కూల్‌లో పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులందరూ తమ కుటుంబ సభ్యులతో ఆదివారం విజ్ఞాన్స్ యూనివర్సిటీలో కలిసారు. నాలుగు దశాబ్దాల అనంతరం కలిసిన వారంతా సందడిగా, సరదాగా, హుషారుగా గడిపారు. ఎవరెక్కడ స్థిరపడ్డారో తెలియజేయడంతో పాటు మిత్రులందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్వీయ చిత్రాలు, బృంద చిత్రాలు దిగారు. గడిచిన రోజులను గుర్తుచేసుకుని ప్రతిఒక్కరూ కొత్త అనుభూతికి లోనయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విజ్ఞాన్ విద్యాసంస్థలు ఉన్నత స్థాయికి ఎదిగి అభివృద్ధి పథంలో నడవడానికి కృషి చేసిన మీరందరూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చి నేడు ఇక్కడ పూర్వ ఉపాధ్యాయుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఎదుగుదలకు మీరందరూ ఫౌండర్స్‌గాను, వెన్నెముకగాను నిలిచారన్నారు. వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు, చదువు నేర్పిన గురువులను ఎప్పటికీ గౌరవిస్తూనే ఉండాలని తెలిపారు. మీరందరు ఇచ్చిన సహకారంతో ప్రస్తుతం విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రముఖ విద్యాసంస్థలతో పోటీపడే స్థాయిలో నిలబడిందన్నారు. అనతికాలంలోనే ప్రతిష్ఠాత్మకమైన నాక్ ఏం గ్రేడ్, ఎన్ఐఆర్ఎఫ్‌లో 72వ ర్యాంక్, రెండు తెలుగు రాష్ట్రాలలో ఇప్పటి వరకు ఎవరూ సాధించని అబెట్ అక్రిడిటేషన్ సాధించడం వంటి అక్రిడిటేషన్లు సాధించిందని పేర్కొన్నారు. పురపాలక టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామకృష్ణ, సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ కమిషనర్ వీరభద్రరావు, చేబ్రోలు ఎంఈవో వెంకటేశ్వర్లు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ ఏ.శారద, కేవీఎస్ రామారావు, నారాయణ, ప్రసాదరావు, పాపకుమారి, నిర్మల, భాగ్యలక్ష్మి, సరళాదేవి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ ప్రారంభించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్ల అసోసియేషన్ అధ్యక్షులు బీఎస్ఆర్ శర్మ, ప్రధాన కార్యదర్శి బీజీ గాంధీ కోరారు. ఆదివారం మంగళగిరి శివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కాంట్రాక్టర్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని జీఓ నెంబర్ 114ను తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ జీఓ ఉత్తర్వులు విడుదల చేసిన వెంటనే చట్ట ప్రకారం ఒక్క విద్యా శాఖలో తప్ప అన్ని శాఖలలో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించారని వారు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లలను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వ అధికారులను అనేకసార్లు కలిసి విన్నవించిన క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రారంభించలేదని అన్నారు. విధి లేని పరిస్థితిలో వినూత్న రీతిలో దశల వారి కార్యక్రమానికి అసోసియేషన్ పిలుపునిచ్చిందని తెలిపారు. ఆ పిలుపులో భాగంగా మంగళగిరి శివాలయంలో హోమం ద్వారా దేవుడిని వేడుకున్నాని తెలి పారు. ఇప్పటికే పిఠాపురంలో చేశారన్నారు. కుప్పం నియోజకవర్గంలో కూడా నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్‌ను కలిసి విన్నవించామనీ వారు తెలిపారు. అయినప్పటికీ ఇంతవరకు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు వేల మంది లెక్చరర్లు కాంట్రాక్టు బేసిక్‌లో పనిచేస్తున్నారని అన్నారు. చాలీచాలనీ వేతనాలతో జీవితం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి జీఓ నెంబర్ 114ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిగ్రీ కళాశాల ప్రధాన కార్యదర్శి డి.రాజు, గుంటూరు జిల్లా అధ్యక్షులు వై.రమేష్ బాబు, కార్యదర్శి ఎం.బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కు స్వాగతం పలికిన హరి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అటవీ శాఖ కార్యాలయంలో అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆదివారం జరిగిన సంస్మరణ కార్యక్రమానికి గుంటూరు విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఘనస్వాగతం పలికారు. చుట్టుగుంట వీఐపీ రోడ్డు మార్గంలో వచ్చిన పవన్ కళ్యాణ్ ప్రజలకు అభివాదం చేశారు. రెల్లి యువ నాయకులు సోమి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో రెల్లి కార్పొరేషన్‌ను కొనసాగించాలంటూ రెల్లి యువత, మహిళలు ప్లకార్డులు ప్రదర్శించారు. జనసేన నగర నాయకులు మెహబూబ్ బాషా, కోలా అంజి, కదిరి సంజీవ్, చిన్నంశెట్టి శ్రీకాంత్, మాధవి, ఆసియా తదితరులున్నారు.

220 మందికి కంటి పరీక్షలు

విశాలాంధ్ర-కాకుమాను : మండల పరిధిలోని కొండపాటూరు గ్రామంలోని ప్రైమరీ హై స్కూల్ నందు యార్లగడ్డ జయప్రదం రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ యార్లగడ్డ అంకం చౌదరి ప్రారంభించారు. డాక్టర్లు రమణ, చైతన్య 220 మందిని పరీక్షించి 102 మందిని శుక్లముల ఆపరేషన్లకు ఎంపిక చేశారు. హాస్పటల్ మేనేజర్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు గన్నవనేని రాఘవ రావు, చుండూరు శ్రీనివాస్, కాటూరి శ్రీనివాస్, అంకినీడు, మండవ లక్ష్మీనారాయణ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎన్నో విశిష్టమైన తీర్పులు ఇచ్చిన జస్టిస్ డీవై చంద్రచూడ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : న్యాయవాదిగా.. న్యాయమూర్తిగా.. సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా ఏ పదవిని నిర్వహించినా రాజీ పడకుండా రాజ్యాంగాన్ని పరిరక్షించడమే తన ప్రధాన కర్తవ్యంగా పని చేసిన జస్టిస్ డివై చంద్రచూడ్ అభినందనీయుడని, ఆయనిచ్చిన తీర్పులు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి కొనియాడారు. ఈ మేరకు అవగాహన సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యక్తులను దృష్టిలో పెట్టుకొని కాకుండా రాజ్యాంగాన్ని ప్రామాణికంగా తీసుకొని తాను తీర్పునిచ్చినట్లు తెలిపారు. ఎన్నో విశిష్టమైన.. కీలకమైన తీర్పులు ఇచ్చారని, వాటిలో కాశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణం ముఖ్యమైనదని, ఎన్నికల బాండ్ల పథకంపై తీర్పు ఇస్తూ దీని చెల్లుబాటు రాజ్యాంగ విరుద్ధమని చాలా నిర్మొహమాటంగా స్పష్టం చేస్తూ ఇచ్చిన తీర్పులు దేశ ప్రజలకు సంతోషాన్ని ఇచ్చాయన్నారు. ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు వెంటనే నిలిపేయాలంటూ ఆయన ఇచ్చిన తీర్పులు ప్రధాన రాజకీయ పార్టీలకు ఇబ్బంది కలిగించినా లెక్క చేయలేదని చెప్పారు.

పాదాల సమస్యలు నిర్లక్ష్యం చేస్తే.. మధుమేహ బాధితులకు ప్రమాదం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మధుమేహం కలవారు కాళ్ళు పాదాల చిన్న సమస్యలను కూడా తేలికగా తీసుకొని నిర్లక్ష్యం చేయరాదని, ప్రమాదకరంగా మారి చివరకు కాలు లేదా వేళ్ళు తొలగించే పరిస్థితులు వస్తాయని ప్రముఖ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ కె.రామలింగేశ్వరరావు తెలిపారు. మధుమేహ నిరోధక మాసం సందర్భంగా స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్ఓ సమావేశ మందిరంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న 'మధుమేహంపై శాస్త్రీయ అవగాహన సభ', 'ఉచిత వైద్య శిబిరాలలో' భాగంగా 'మధుమేహం-పాదాల పరిరక్షణ'అనే అంశంపై శాస్త్రీయ అవగాహన సభ, ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.రామలింగేశ్వరరావు మాట్లాడుతూ దీర్ఘకాల మధుమేహ బాధితులలో రక్తనాళాలు సన్నబడిపోవడం.. రక్త సరఫరా సరిగ్గా జరగకపోవడం.. న్యూరోపతి వల్ల స్పర్శ నొప్పి తీవ్రత తెలియకపోవడం...రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటి కారణాల వల్ల చిన్నదెబ్బ తగిలినా గాయాలు పెద్దవి అవుతాయని పేర్కొన్నారు. నొప్పి తెలియని కారణంగా మధుమేహ బాధితులు వాటినీ నిర్లక్ష్యం చేస్తున్నారని, ఆ గాయాలు ఇన్ఫెక్షన్‌కు గురై అవి బాగా పెరిగిపోయి చీముపట్టి ప్రమాదకరంగా మారతాయని అన్నారు. ఆ గాయాలలో ఇన్ఫెక్షన్ పెరిగిపోయి ఆ భాగం కుళ్ళిపోవడమే కాక సూక్ష్మజీవులు రక్తంలో చేరి సెప్టిసీమియాకు దారితీసి ప్రాణాంతకం అవుతుందన్నారు. ఎల్లప్పుడూ కాళ్లు, వేళ్ళ మధ్య తేమ లేకుండా చూసుకోవాలని, చెప్పుల విషయంలోనూ...గోళ్ళు కత్తిరించే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మధుమేహ బాధి తుల రక్తంలో షుగర్ శాతం పూర్తిగా నియంత్రణలో ఉంచు కుంటూ, కాళ్లు పాదాలను జాగ్రత్తగా పరీక్షించు కోవాలన్నారు. ఎస్‌హెచ్ఓ అధ్యక్షులు డాక్టర్ సేవకుమార్

ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ రామలింగేశ్వరరావు

మాట్లాడుతూ మన తెలుగు రెండు రాష్ట్రాల్లో మధుమేహం చాపకింద నీరుల వేగంగా వ్యాప్తి చెందుతుందని, ప్రతి ఒక్క కుటుంబంలో ఒకరైన మధుమేహ బాధితులు ఉండటం ఒకింత బాధించే విషయమేనన్నారు. ప్రజారోగ్య, ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపే మధుమేహం నిరోధకంలో ప్రతి ఒక్క పౌరుడు, ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సభకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ,మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి ధనుంజయ రెడ్డి అధ్యక్షత వహించారు. సభానంతరం పాదాల సమస్యలు గల వారిని డాక్టర్ రామ లింగేశ్వరరావు పరీక్షించి వైద్య సలహాలు అందజేశారు. శిబిరంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ బి.చైతన్య, ఎస్‌హెచ్ఓ మేనేజర్ పి.నిర్మల రాణి, మానవతా సచ్చంద సేవా సంస్థ సభ్యులు ఆలా అనంతరామయ్య, లక్ష్మీనారాయణ, సాయిరాం, సాంబశివరావు, శివాజీ, లక్ష్మి సామ్రాజ్యం పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణులకు సరకుల వితరణ

విశాలాంధ్ర - వినుకొండ : బ్రాహ్మణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జి.వి. మాధవ రావు ఆధ్వర్యంలో ఆది వారం 7 కుటుంబాలకు బియ్యం, నూతన వస్త్రాలు బహుకరణ జరిగింది. ఈ నెలలో దాతలు చింతలచెర్వు రాఘవేంద్ర రావు, గోపాలుని వెంకట సుబ్బారావు, శ్రీనివాస రావు (హైదరాబాద్), ఆనందా చార్యులు, భువనగిరి సుబ్రహ్మణ్యం, చింతలపూడి వరద రాజ గోపాల రావు, గాలి శ్రీనివాసరావు, పాలుట్ల కమల కుమారిల సహాయ సహకారాలతో 7 మందికి బియ్యం, చీరెలు వితరణ జరిగినది. అనంతరం ప్రకాశం జిల్లా పుల్లలచెర్వు మండలం యండ్రపల్లి గ్రామానికి ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నుకున్న సోదరి తాళ్లపల్లి లక్ష్మి నరసమ్మ, భర్త వెంకట సుబ్బలక్ష్మి సత్య నారాయణ కు పూలమాల,శాలువ, మెమంటో లతో ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నప్రగడ వెంకటేశ్వర రావు, ఎమ్.వి. శర్మ, సి. హెచ్ భద్రయ్య, అన్నా ప్రగడ సూరి.శివాపురం నరేష్, ధూళిపాళ్ల నాగేశ్వరావు, బి. రవి కుమార్, ధూళిపాళ్ళ వెంకటేశ్వర్లు చలపతి రావు తదితరులు పాల్గొన్నారు.

నక్క రమణారావుకు సత్కారం

విశాలాంధ్ర - వినుకొండ : నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను రాయల్ సహకారంతో వినుకొండ జనసేన పార్టీ తరపున వినుకొండ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులయిన సందర్భంగా శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు నక్క రమణారావును శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు స్థానిక నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-దాచేపల్లి: నారాయణపురం లోని శ్రీ సరస్వతీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, కేసానపల్లి టీడీపీ నాయకుడు కోట సాయన్న ఆదివారం స్థానిక శ్రీ భగవాన్ కాశీనాయన ఆశ్రమానికి తోడ్పాటును అందించారు. కార్తీక మాసం సందర్భంగా అందులో ఉన్న వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకుడు మార్కాపురం శ్రీనివాసరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాల కంభంపాటి నారాయణ జూనియర్ కళాశాల నందు ఆదివారం హైదరాబాదుకు చెందిన ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ సౌజన్యంతో, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి బి.రాంబాబు ఆధ్వర్యంలో ఉచిత రక్తనాళాల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పరీక్షలు జరిపారు. మొత్తం 75 మంది రోగులకు పరీక్షలు జరిపి వారికి పలు సూచనలు, సలహాలను తెలియజేశారు. ముఖ్యంగా వెరికోస్ వెయిన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వంశిక, అనిల్, నవీన్, లోకేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష సభ్యత్వాలు లక్ష్యంగా పనిచేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వినుకొండ : నియోజకవర్గంలో ఈసారి కనీసం లక్ష సభ్యత్వాలే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. గత సారి 67 వేలు సభ్యత్వాలు చేయించామని, ఈసారి ఆ సంఖ్య దాటించేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. ఆదివారం వినుకొండ టీడీపీ కార్యాలయంలో ఈపూరు మండల నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీశ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు ప్రతి 4 ఓట్లలో ఒకరికి తెదేపా సభ్యత్వం ఉండేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెదేపా జీవితకాల సభ్యత్వాన్ని తీసుకున్న నాయకులను సత్కరించారు. గోపువారిపాలెం సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు, అంగలూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు అబ్బూరి శ్రీనివాసరావు(గుండేపల్లి), సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు కాకుమాను రామారావు (బొగ్గరం) రూ.లక్ష చొప్పున చెల్లించి పార్టీ జీవితకాల సభ్యత్వం పొందారు. ఇదే స్ఫూర్తితో పార్టీ నాయకులు, యువత, మహిళలతో పాటు మొన్నటి ఎన్నికల్లో పార్టీకి అండగా నిలిచిన వర్గాలు తెదేపా సభ్యత్వాలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జులు, మండల, గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారంతా కూడా సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని రికార్డు స్థాయిలో నిర్వహించాలని ఎమ్మెల్యే జీవీ కోరారు. బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా సభ్యత్వ నమోదు ప్రక్రియ తప్పనిసరి అన్నారు. సభ్యత్వాల్లో వినుకొండ నియోజకవర్గం మేటిగా ఉండాలన్నారు.

జగన్ అసెంబ్లీకి వెళ్లకపోవడం ప్రజా తీర్పును అగౌరవపరచటమే

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని, మాట్లాడే అవకాశం ఉండదని కుంటి సాకులు చెబుతూ ప్రజా తీర్పును గౌరవించుకుండా అసెంబ్లీకి రావడం లేదని నిర్లజ్జగా వైసీపీ అధినేత జగన్ ప్రకటించటం అప్రజాస్వామికమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మొదటి 2014-19 కాలంలో కూడా జగన్ అదే తప్పు చేశారని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలుగా ఉన్నవారికి కొన్ని బాధ్యతలు ఉంటాయన్నారు. చట్టసభ సభ్యుడిగా ప్రజలు ఎందుకు ఎన్నుకున్నారంటే.. చట్టసభలకు వెళ్లి చట్టాలు చేసే ప్రక్రియలో పాలు పంచుకోవడానికి.. ప్రజా సమస్యలపై చర్చించటానికేనని, తమకేదో అక్కడ మైక్ ఇవ్వరని చెప్పి ఎగ్గొడితే అది ప్రజాద్రోహం అవుతుందన్నారు. అసలు అసెంబ్లీకే వెళ్లని వారికి ఇక ఎమ్మెల్యే పదవితో పనేముంటుందని ప్రశ్నించారు. అందరూ రాజీనామాలు చేసి మీడియా ముందు మాట్లాడుకోవచ్చుకదా అని ఎద్దేవా చేశారు. ఇటువంటి వారికి ఎమ్మెల్యే పదవులు అవసరం లేదన్నారు.

అచ్చంపేటలో కొమ్మాలపాటి పర్యటన

విశాలాంధ్ర-పెదకూరపాడు : అచ్చంపేటలో పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాల పాటి శ్రీధర్ ఆదివారం పర్యటించారు. నియోజవర్గ పరిధిలోని అచ్చంపేట మాజీ సర్పంచి సంధ్య పోగు వెంకయ్య కుమారుడి వివాహానికి హాజరై అచ్చంపేటలో ఆప్యాయతగా పలకరించుకుంటూ పార్టీ కార్యకర్తల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈనాటి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై బురదజల్లి ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తారు. ఐదు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగాత ప్రజలపై మోయలేని భారాలు మోపి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నందిగామ ఆశీర్వాదం, మొక్కపాటి గిరిబాబు, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవండి: పెమ్మసాని

విశాలాంధ్ర-తాడికొండ : విద్యార్థులు కష్టమైన పట్టుదలతో ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, టెలి కమ్యూనికేషన్ల శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలను ఆదివారం సందర్శించారు. నూతన గృహాలకు ప్రహరీ గోడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో మేధస్సు కలిగిన విద్యార్థులను మరింత నైపుణ్యవంతులుగా తయారు చేసేందుకు ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని కొనియాడారు.పాఠశాలల్లో మౌలిక వసతులు కనిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అలాగే గ్రామ అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ కుమార్, గురుకుల పాఠశాలల కార్యదర్శి వీఎన్ మస్తానయ్య, ఎంఈఓ తెనాలి ఇందిరా, ఎంపీడీఓ కె.సమత వాణి, తహశీల్దార్ కె.నాసరయ్య, పంచాయతీ కార్యదర్శి జి.హరిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు కమిటీ మాజీ డైరెక్టర్ అమర్ మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి: పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ మాజీ డైరెక్టర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి, పత్తి, మిర్చి, ధాన్యం కొనుగోలు దారుడు, దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురానికి చెందిన టీడీపీ నాయకుడు, ఆర్య వైశ్య సంఘీయుడు వల్లంబొట్ల అమర్ (54) ఆదివారం మృతి చెందారు. కొద్ది నెలల కితం నుంచి అనారోగ్యంతో ఉన్న అమర్ గుంటూరులో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. దాంతో ఇంటి వద్దనే ఉంటున్న ఆయన అకాల మరణానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఫోన్ చేసి అమర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీతో పాటు వ్యక్తిగతంగా కూడా అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. అదే విధంగా సీపీఐ నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, కొమెర వెంకట్రావు, వేముల వెంకటరెడ్డి, మందపాటి రమణారెడ్డి తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పార్టీలకు అతీతంగా నాయకులు, వ్యాపార వర్గాలు పలువురు హాజరై అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

536 మందికి కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-మాచర్ల: ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల, శంకర్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని జండా చెట్టు షాది ఖానా లో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, యనమల కేశవరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీతో చెవి, ముక్కు, గొంతు,కంటి పరీక్షలు నిర్వహించడం పేదవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ షేక్ మీరావలి మాట్లాడుతూ వైద్య శిబిరంలో 536 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా సుమారు 266 మందికి శుక్లం ఆపరేషన్ కు సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల గత 13 సంవత్సరాలుగా దాదాసాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో షేక్ నాగూర్ భాష, డాక్టర్ వసీం మీరా, షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ నజీమా, షేక్ జానీ భాష, మీరా తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటి సర్వే

విశాలాంధ్ర-దుర్గి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వే కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. దీనిలో భాగంగా గ్రామ సచివాలయ సిబ్బంది ఇంటింటికి వచ్చి చరవాణిలో కుటుంబ వివరాలు నమోదు చేశారు. మండల పరిధిలోని ఓబులేశునిపల్లె గ్రామంలో హౌస్ హోల్డ్ సర్వే కార్యక్రమం జరుగుతున్న తీరును ఎంపీడీవో పి.శివప్రసాద్ ఆదివారం పరిశీలించారు. సర్వే వేగవంతం చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

అకౌంట్ మేళ

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని కమ్మవారి పాలెం గ్రామం యానాది కాలనీలోని గిరిజనులైన యానాది ప్రజలకు ఆదివారం పోస్టల్ డిపార్ట్‌మెంట్ గ్రామీణ డాక్ సేవక్ రాము ప్రత్యేకంగా ఎన్‌పీసీఐ లింక్, డీబీటీ మ్యాపింగ్‌తో అకౌంట్ మేళ నిర్వహించారు. దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే ప్రయోజనాలకు అర్హత కల్పించారు. ఈ కార్యక్రమంలో పోట్లూరి వెంకట్రావు, పాస్టర్ ప్రభుదాస్ పాల్గొన్నారు.

ఓటర్ల సవరణ శిబిరం తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి: ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, సవరణలు వంటి ప్రక్రియ నిర్వహించేందుకు స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 ప్రక్రియలో భాగంగా ప్రత్యేక శిబిరం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సూచనలు మేరకు మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద శని, ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించినట్లు సహాయ ఎన్నికల నమోదు అధికారి, తహశీల్దార్ బి.ఫణీంద్ర కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రత్యేక క్యాంపెయిన్‌కు ప్రజల నుంచి స్పందన తీరు ఏవిధంగా ఉందో ఆయన పరిశీలించారు. ఈ ప్రత్యేక శిబిరంలో కొత్త ఓటరు నమోదుకు-34, మార్పులు-42, తొలగింపులు-15 ఫామ్స్ వచ్చినట్లు చెప్పారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తన పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండి ప్రజల నుంచి ఫామ్స్ తీసుకున్నట్లు తహశీల్దార్ తెలిపారు.

నేత్రదానం అభినందనీయం

విశాలాంధ్ర–శావల్యాపురం: చనిపోయిన వ్యక్తి నేత్రాలు మరొకరికి దానం చేసి వారికి చూపును ప్రసాదించడం అభినంద నీయమని అమ్మ నేత్ర, అవయవ, శరీరదాన ప్రోత్సా హకుల సంఘం పల్నాడు జిల్లా కో ఆర్డినేటర్ సంద్రపాటి చలపతిరావు అన్నారు. శావల్యాపురం మండలంలోని వేల్పూరు గ్రామానికి చెందిన దొప్పలపూడి లింగమ్మ (82) వృద్ధాప్యంతో ఆదివారం మృతిచెందగా ఆమె కుటుంబసభ్యులు లింగమ్మ నేత్రాలను దానం చేశారు. చలపతిరావు ఇచ్చిన సమాచారంతో పెదకాకాని శంకర్ ఆసుపత్రి ఐ–బ్యాంక్ సిబ్బంది డాక్టర్ వందన తన సిబ్బందితో వేల్పూరు గ్రామానికి వచ్చి మృతురాలు లింగమ్మ కళ్ళలోని కార్నియా పొరలు సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వందన మాట్లాడుతూ నేత్రదానంపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని, మృతదేహాన్ని ఏసీబాక్స్ లో పెట్టి 8గంటలలోపులో నేత్రాలను దానం చేయాలని, వ్యక్తి చనిపోయిన వెంటనే ఐ–బ్యాంక్ సిబ్బందికి సమాచారమివ్వాలన్నారు. నేత్రదానంతో పలువురికి ఆదర్శంగా నిలిచిన లింగమ్మ కుటుంబ సభ్యులు దొప్పలపూడి శ్రీనివాసరావు, నాగమ్మ, అంజమ్మ, వెంకటేష్, అంజమ్మ, ప్రమీలను ఐబ్యాంక్ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర–తెనాలి : తెనాలి రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠ పురం, ఏషియన్ వాస్కులర్ హాస్ప టల్ వారి ఆధ్వ ర్యంలో తెనాలి ఆర్టీసి బస్టాండ్ ఔట్‌గేట్ ఎదురు ఈగల్ రెస్టారెంట్ నందు ఆదివారం ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం నిర్వహించారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు మాట్లాడుతూ తెనాలి పరిసర ప్రాంతంలో నరాల వ్యాధితో బాధపడుతున్న వారికి రోటరీ క్లబ్ తరఫున ఈ పరీక్షలు నిర్వహించడం గొప్పగా ఉంద న్నారు. డాక్టర్ అనిల్ మాట్లాడుతూ డయాబెటిస్ ఉన్న వారికి రక్తనాళాల వాపులు ఉన్నవారికి కాళ్ళల్లో మొద్దుబారటం వాపులు వెరికోస్ ఉన్న వారికి ఉచితముగా పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేసి ఉచితంగా తగిన మందులను, వారు తీసుకోవల్సిన జాగ్రత్తలను గురించి వివరించామన్నారు. కార్యక్రమంలో టెక్నీషియన్ సాయితేజ, మేనేజర్ రాదపాక కుమార్, క్లబ్ కార్యదర్శి దేవయజనం మురళీకృష్ణ, క్లబ్ రిలేషన్ జోనల్ ఛైర్మన్ ఈదర వెంకట పూర్ణచంద్, గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళీకృష్ణ, జి.వి. నారాయణ, జాస్తి నరేంద్ర, కాకుమాను ఉపేంద్ర, కె.వి. సుబ్బారావు, రాజశేఖర్ రెడ్డి, షేక్ సుభాని, అలపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

షర్మిల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి: విజయ్

విశాలాంధ్ర–పెదకాకాని : మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలకా విజయ్ మాట్లాడుతూ ఈ నెల 14న సాయంత్రం నాలుగు గంటలకు పెదకాకాని ప్రధాన సెంటర్‌లో పార్టీ జాతీయ నాయకులు నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఆవిష్కరించడానికి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు, మాజీ కేంద్ర మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కంతేటి యలమందరావు, జొన్నల వెంకటరెడ్డి, కండెల నాగరాజు, షేక్ నాగుల్ మీరా, బొందలపాటి పెద్ద రంగయ్య, బెజ్జం రాజేష్, బట్టు దిలీప్ పాల్గొన్నారు.

వైభవంగా మహా రుద్రాభిషేకం..

హాజరైన ఎమ్మెల్యే జీవీ దంపతులు

విశాలాంధ్ర – వినుకొండ : లోక కళ్యాణార్థం వినుకొండ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం సాయం త్రం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ (గుంటూరు) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మృత్తిక (మట్టి) శివలింగానికి నిర్వహించిన మహా రుద్రాభిషేకం ఆద్యాంతం నేత్రపర్వంగా సాగింది. మహా రుద్రాభిషేక మహోత్సవానికి వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు లీలావతి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్, అమ్మ ఆశ్రమం గురువు తో పాటు ఆశ్రమ సేవకులు పాల్గొని మహాశివునికి విభూది, పసుపు, కుంకుమ,అన్నం,పన్నీరు, పంచామృతాలు,నెయ్యి, పాలు, పెరుగు, తమలపాకులు, పండ్లు, వివిధ రకాల పుష్పాలతో 40 నిమిషాల పాటు నిరాటంకంగా నిర్వహించిన అభిషేకాలు వేలాదిగా తరలివచ్చిన భక్తులను తన్మయత్వం చేశాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.. కైలాసమే భువికి దిగి వచ్చిందా.. సాక్షా త్తుగా ఆ పరమేశ్వరుడే విచ్చేసి అనుగ్రహించాడు అన్న రీతిలో మహా రుద్రాభిషేకాన్ని అత్యంత వైభవంగా నిర్వహిం చారని అమ్మ ఆశ్రమం సేవకులను కొనియాడారు. ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెంపొందించడంతో పాటు లోక కళ్యాణార్థం కార్తీక మాసంలో మహా శివునికి రుద్రాభిషేకం నయన మనోహరంగా నిర్వహించడం అభినందనీయమ న్నారు. మహోత్తరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. వినుకొండ కొండపై వెంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం , కొండపై ఘాట్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని త్వరలో దేవాలయ నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఆలయ నిర్మాణానికి ప్రజల సహాయ సహకారాలు అందించాలని కోరారు. రుద్రాభిషేకం అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దంపతులు నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, శంకర్రావు శ్రీనివాసరావు, వినుకొండ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ యార్లగడ్డ లెనిన్ కుమార్, బీజేపీ నాయకులు మేడం రమేష్, పట్టణ ప్రముఖులు, పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

తులసి సీడ్స్ సౌజన్యంతో కర్రసాము పోటీలు

విశాలాంధ్ర–గుంటూరు కలెక్టరేట్ : తులసి సీడ్స్ సౌజన్యంతో ఏన్షియంట్ ఇండియన్ శిలంబమ్ ఫెడరే షన్ ఆధ్వర్యంలో గుంటూరు టీజేపీఎస్ టీజేపీఎస్ కళాశాలలో సౌత్ ఇండియా స్థాయిలో శిలంబం పోటీలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ పోటీలను టీజేపీఎస్ కళాశాల కరస్పాం డెంట్ బ్రహ్మం ప్రారంభించారు. పోటీలకు పూర్తిగా అవసరమైన క్రీడాసామాగ్రి, మెడల్స్, మెమెంటోస్, టీషర్ట్స్, 300 మంది క్రీడాకారులకు భోజనం వసతి, అల్పాహార వస తులను తులసి సీడ్స్ వారు ఏర్పాటు చేశారు. దీనికి గాను రూ.2.50 లక్షలు తులసి సీడ్స్ వారు సమకూ ర్చడం జరిగింది. ఈ పోటీలు ఆద్యంతం ఆసక్తికరంగా, రసవత్త రంగా జరిగాయి. పోటీలలో గెలుపొం దిన కర్రసాము వీరులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ముఖ్యఅతిథి తులసి రామచంద్ర ప్రభు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా శ్రమిస్తూ 'ప్రథ మ సౌత్ ఇండియా సిలంబమ్ 2024' పోటీలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కార్యక్రమ నిర్వహణ విజయవంతంగా పూర్తి చేసిన కర్రసాము కోచ్ వర్మ, కర్రసాము గ్రాండ్ మాస్టర్ జిడుగు సుబ్బారావును ప్రభు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రాచీన కళ కర్రసాము(సిలంబం) కనుమరుగు అవ్వకూడదనే ఉద్దేశ్యం తోనే ఈ కార్యక్రమ ఏర్పాటుకు పూర్తి సహాయ సహకారాలు అందించామ న్నారు. భవిష్యత్‌లో కూడా సహకరిస్తా మని వెల్లడించారు. ఈ టోర్నమెం ట్‌లో ఆంధ్ర, తెలంగాణ, కేరళ, తమిళనాడు రాష్ట్రాల నుంచి 300 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉగ్గిరాల సీతారామయ్య, దళవాయి సుబ్రహ్మణ్యం, సిద్ధార్థ వర్మ, సుదీర్, సుమంత్, వర్మ, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే సమాజంలో చైతన్యం

విశాలాంధ్ర–దుర్గి: విద్య ద్వారానే సమాజంలో చైత న్యం వస్తుందని కార్ప్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ టి.అమర్నాథ్ అన్నారు. కార్ప్ సంస్థ బాలబాట ఆర్గనైజర్ల సమావేశం దుర్గి మండలం ముటుకూరు గ్రామంలో ఆదివారం జరిగింది. సమావేశానికి అమర్నాథ్ ముఖ్యఅతిథిగా వచ్చి మాట్లా డారు. ఈ సమావేశానికి బాలబాట ఏసిఓ కుక్కమూడి ప్రమీల అధ్యక్షత వహించారు. బాలబాట ఆర్సిఓ పి ప్రసాద్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో పిల్లలను పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలని ఆయన కోరారు. దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ విద్య లేకపోతే నేడు అన్ని రంగాలలో రాణించలేమని,కార్ప్ సంస్థ జిల్లాలో వెనుకబడిన ప్రాంతం దుర్గి మండలంలో విద్య పట్ల చూపుతున్న విధానం చాలా బాగుందని కార్ప్ సంస్థ సేవలు ప్రశంసనీయమని ఆయన అన్నారు. అనంతరం బాలబాట డి.ఓలకు ఒకనెల ప్రొవిజన్ అందించారు. కార్యక్రమంలో విద్య చైతన్య గేయాలు ఆలపించారు. ఈకార్యక్రమంలో ముటుకూరు ఏ ఈఎల్‌సి పాస్టర్ రెవరెండ్ కటికల యేసుదానం తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర–పెదనంది పాడు: మండల పరిధిలోని నాగభైరవవారిపాలెం గ్రామంలో ఆదివారం హైదరాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీస్ అకాడమీ నందు ఇండియన్ పోలీస్ సర్వీస్ వారికి యోగా తరగతులలో శిక్షణ ఇచ్చే కనపర్తి నాగ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో యోగ తరగ తులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శాంతకుమారి మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ నియంత్రణకు యోగ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆళ్ళ వెంక టరత్నం, నాగభైరవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రామారావుకు ఘన నివాళి

విశాలాంధ్ర–మంగళగిరి : ఎస్సీ వర్గీకరణకు తెలుగుదేశం ప్రభుత్వం అంగీకరించి అమలు చేయటానికి సిద్ధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారని మాజీ మంత్రి, సీనియర్ నాయకులు డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. ఆదివారం చిలువూరులో ఇందుపల్లి రామారావు సంస్మరణ సభలో పాల్గొనటానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణపై వైసీపీ వైఖరి చెప్పాలని డొక్కా కోరారు. ఎస్సీ వర్గీకరణకు మాలలు పెద్దన్న పాత్ర పోషించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మాలలు, మాదిగలు సోదరభావంతో ఐక్యంగా ఉండి మనకు రావాల్సిన రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేసేందుకు కృషి చేద్దాం అన్నారు. ఈ మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు కట్టెపోగు ఉదయ భాస్కర్, అత్తోట జోసెఫ్ కుమార్ తదితరులు ఉన్నారు. ముందుగా జరిగిన రామారావు సంస్మరణ సభకు ఇందుపల్లి జయరావు అధ్యక్షత వహించారు.

దళిత యువకుడి దారుణ హత్య

విశాలాంధ్ర–పొన్నూరు: ములుకు దురు గ్రామంలో దళిత యువ కుడు దారుణ హత్యకు గుర య్యాడు. మృతుడు నక్కల దేవ రాజ్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి బయటికి వెళ్లిన దేవరాజు ఆదివారం గ్రామం చివర శవమై కనిపించాడు. దళితవాడ ప్రజలు దేవరాజ్ ను హత్య చేశారని, జిబిసి రోడ్డుపై ఆందోళన చేశారు. తెనాలి డీఎస్పి జనార్ధనరావు, పొన్నూరు సిఐ కోటేశ్వరరావు ఘటన స్థలానికి వచ్చి విచారిస్తున్నారు. ఆదివారం మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొందుగల చైతన్య కుటుంబ సభ్యులతో కలిసి ప్రభుత్వ వైద్యశాల వద్ద మీడియాతో మాట్లాడారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించి మృతుడి కుటుంబానికి 5 ఎకరాల భూమితో పాటు 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఉండవల్లిలో అక్రమ నిర్మాణాలు

విశాలాంధ్ర–తాడేపల్లి : రాజధానికి ముఖద్వారంగా ఉన్న ఉండవల్లిలో.. గ్రామం మొదట్లో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం వద్ద అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శలు వినవస్తున్నాయి. ముఖ్యంగా పంట కాలువలపై ఎటువంటి నిర్మాణాలు జరపరాదని ఇరిగేషన్ శాఖ నిబంధనలు తెలుపుతున్నాయి. అటువంటిది ఉండ వల్లి లిఫ్ట్‌కు సంబంధించి కాలవపై కాంక్రీట్ బెడ్ వేసి రోడ్డు నిర్మాణం కూడా చేస్తున్నారు. ఇటీవల అధికారులు అక్రమ నిర్మాణాలను సందర్శించి నిలుపుదల చేయాలని ఆదేశించి వెళ్లారు. ఏం జరిగిందో తెలియదు గానీ నిర్మాణాలు యధావిధిగా కొనసాగుతూనే ఉన్నాయి. అధికారులు పలు రకాల ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

ముటుకూరులో వైద్య శిబిరం

విశాలాంధ్ర–దుర్గి: మండల పరిధిలో ముటుకూరు గ్రామంలో అమూల్య నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు తనయుడు డా.చదలవాడ ఆదిత్య ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు గౌతమ్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చదలవాడ ఆదిత్య మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడం తన తండ్రి నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబు స్ఫూర్తితోనే సాధ్యమైంది అన్నారు. రోగులకు వైద్య పరీక్షలు జరిపి అవసరం మేరకు ఉచితంగా మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచి దొండపాటి చెన్నయ్య, లింగా రమేష్, లింగా బ్రహ్మయ్య, గర్నె రమేష్, చప్పిడి రాము తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం: వైసీపీ

విశాలాంధ్ర–మంగళగిరి : కార్యకర్తలకు వైసీపీ అండగా ఉంటుందని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మంగళగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ వేమారెడ్డి అన్నారు. ఆదివారం తాడేపల్లి మండలం రూరల్ గ్రామాల వైఎస్సార్‌సీపీ విస్తృత సమావేశం మంగళగిరిలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో వెంకట నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

పెమ్మసానికి దేగల కృతజ్ఞతలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన గుంటూరు అర్బన్ టీడీపీ అధ్యక్షులు దేగల ప్రభాకర్ కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పరిశ్రమల అభివృద్ధిపై పలు అంశాలను చర్చించారు. దేగల ప్రభాకర్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమల అభివృద్ధి పూర్తిగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయటానికి కావాల్సిన మౌలిక వసతులు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సహాయ సహకారాలు అందించాలని దేగల ప్రభాకర్ కేంద్ర సహాయ మంత్రిని కోరారు. రాష్ట్ర అభివృద్ధిలో తనను భాగస్వామ్యం అయ్యేందుకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు దేగల ప్రభాకర్ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. నూతన పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు కూడా చాలా అవసరమన్నారు. స్పందించిన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహాయ, సహకారాలను అందిస్తానన్నారు.

వెంకట నర్సయ్య స్మారక పోటీలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : గ్రామానికి చెందిన కవి బ్రహ్మ ఏటుకూరి వెంకట నర్సయ్య 75వ వర్ధంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు జరుగుతాయని పెదకూరపాడు అభివృద్ధి వేదిక కన్వీనర్, ప్రజా కవి దర్శి శేషారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాసరచన పోటీలు ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు పెదకూరపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 12వ తేదీన ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ప్రారంభమగును. వ్యాస రచన పోటీ నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువ పై వ్రాయవలసి ఉంటుంది. ఆసక్తిగలవారు పెదకూరపాడు అభివృద్ధి వేదిక (పిడిఎఫ్), కన్వీనర్, ప్రజాకవి దర్శి శేషారావు- 8790682858, ప్రధానోపాధ్యాయులు కెవీ రమణ-8309754060, నియోజకవర్గ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు కోటేశ్వరరావు-7013511748ను సంప్రదించగలరు.

ఊహించని బాధ్యత అప్పగించారు : మంజులా రెడ్డి

విశాలాంధ్ర-రెంటచింతల: తాను ఊహించని పదవిని సీఎం చంద్రబాబు ఇచ్చారని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సొసైటీ చైర్మన్ చేరెడ్డి మంజులా రెడ్డి అన్నారు. ఆదివారం రెంటచింతల టీడీపీ కార్యాలయంలో పార్టీ నేత లు మంజులను ఘనంగా సన్మానిం చారు. బస్ స్టాండు కూడలిలోని ఎన్టీ ఆర్ విగ్రహం వద్ద సీఎంచంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నర్సరా వుపేట ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి చిత్రప టాలకు పాలాభిషేకం చేశారు. బాణా సంచా కాల్చి శ్రేణులకు తీపి పదా ర్థాలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆమె విలే కరులతో మాట్లాడుతూ పార్టీలో సామా న్య కార్యకర్తనైన నాకు రాష్ట్రస్థాయి పదవి ఇస్తారని కలలోకూడా ఊహించ లేదన్నారు. వైసీపీ కంచుకోటైన రెంటా లలో టీడీపీ జెండా ఎగరాలని స్వాతం త్ర్య వచ్చిన తర్వాత తొలి మహిళాగా సీఎం గుర్తించి ఆ పదవి అప్పగించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నిక రోజున రిగ్గింగును అడ్డుకున్నా మహిళాగా వైసీపీ శ్రేణుల దాడిలో గొడ్డలి వేటుపడ్డ టీడీపీ కార్యకర్తలకు ఇచ్చిన అరుదైన గుర్తింపుగా భావిస్తున్నానన్నారు. ప్రమాదం జరిగిన గుంటూరు హాస్పటల్ ఉన్న రోజులలో పలు సార్లు సీఎం సతీమణి భువనేశ్వరి ఫోన్ చేసి ఆరోగ్య గురించి వాకబు చేశారని గుర్తు చేశారు. అలాంటి నేత లున్న పార్టీలో కార్యకర్తగా పనిచేసేం దుకు, ప్రాణాలిచ్చేందుకైనా సిద్ధంగా ఉన్నాను. పార్టీ అప్పగించిన బాధ్య తను సమర్ధవంతంగా నిర్వహిస్తా న్నారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, గొంటూ సుమంత్ రెడ్డి, బోదపాటి రామకృష్ణ, చేరెడ్డి కోటిరెడ్డి, మూలీ రాజారెడ్డి, సతీష్, వెన్నా కృష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డి, రాజకుమార్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తవ్వకం ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించవద్దు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రభుత్వం ఇసుక విధానంలో అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలపై మరింత భారం పడటమే కాకుండా భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా పోతుందని ఏఐటీయూసీ చిలకలూరిపేట అధ్యక్షులు పేలూరి రామారావు అన్నారు. ఇసుక త్రవ్వకం ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించవద్దని, ఇసుకపై అన్ని రకాల పన్నులు ఎత్తివేయాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలన్న పలు డిమాండ్లతో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నవంబర్ 11వ తేదీ రాష్ట్రం వ్యాప్తంగా పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా కళామందిర్ సెంటర్ గాంధీపార్కు ఎదురు ఉన్న భవననిర్మాణ కార్మికులసంఘం కార్యాలయం వద్ద కార్మికులతో ఆయన మాట్లాడారు. పలనాడు జిల్లా కేంద్రం నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగేటువంటి నిరసన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని చిలకలూరిపేట నియోజకవర్గ ఏఐటియుసి అధ్యక్షులు పేలూరి రామారావు కోరారు. ఇసుక లభ్యం కాక కూలి పనులు లేక కార్మికుల కుటుంబాలు పస్తులు ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కాసా సాంబయ్య, చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు తూబాటి సుభాని, యూనియన్ నాయకులు పల్లపు వీరయ్య, వేజెండ్ల నరేంద్ర, భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల భారం సరికాదు: సీపీఐ

విశాలాంధ్ర-అమరావతి : రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలకు ప్రజలు సతమతమవుతూ ఉంటే ధరలు నియంత్రించాల్సిన ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడం సరికాదని సీపీఐ ఏరియా కార్యదర్శి మునగోటి శ్రీనివాస రావు అన్నారు. ఆదివారం అమరావతిలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండి విద్యుత్ చార్జీలు పెరుగుదలకు నిరసన వ్యక్తం చేస్తూ రానున్న కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని నమ్మబలికి అధికారాన్ని చేపట్టిన తరువాత ట్రూ అప్ పెంచి రూ.18 వేల కోట్ల పెనుభారాన్ని ప్రజలపై మోపటాన్ని శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. విద్యుత్ కమీషన్ చెప్పిందన్న సాకుతో విద్యుత్ ఛార్జీలు పెంచటం మాట తప్పటమేనని అన్నారు. పత్తి, మిర్చి, అపరాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విద్యుత్తు మీటర్లు పెట్టే యోచన విరమించాలని కోరారు. విద్యుత్తు చార్జీలు తగ్గించి ప్రజలను ఆదుకోవాలని, లేనిపక్షంలో వామపక్ష పార్టీలతో కలిసి ప్రజాపోరు నిర్వహించేందుకు సమాయత్తం అవుతామని తెలిపారు. సీపీఐ జిల్లా నాయకులు భైరాపట్నం రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలపై పెనుభారాలు మోపే విద్యుత్ ఛార్జీలు పెంచడం సరైంది కాదని అన్నారు. మండల సీపీఐ కార్యదర్శి కె.చెన్నకేశవరావు, జె.యుగంధర్, గోపి, కె.మంత్రాలు, నందూరు జోజి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి : ఆరేటి



విశాలాంధ్ర-పొన్నూరు: భవన నిర్మాణ కార్మికులకు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డులు పున రుద్ధరించాలని ఏఐటీ యూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు డిమాండ్ చేశారు. ఈనెల 11న ఉదయం 10 గంటలకు గుంటూరు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని ధర్నాలు విజయవంతం చేయాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 42 వేలమంది క్లైంలను పరిష్క రించి ఆర్థిక సమస్యలను పరిష్కరించకుండా గత ప్రభుత్వం వదిలేసిందని, తాము అధికారంలోకి వస్తే ఆ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడిచిన సమస్యను పరిష్కారం చేయలేదని వెంటనే సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గుంటూరు ఏడు కొండలు, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుమ్మడి రోశయ్య, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వజ్రంగం, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విడదల రజిని, డైమండ్‌బాబులకు వైసీపీశ్రేణుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : చిలకలూరి పేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన మాజీమంత్రి విడదల రజిని, తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన గుంటూరు డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ వనమా బలవజ్ర బాబు (డైమండ్‌బాబు)లను ఆ పార్టీ నాయకులు ఎలికా శ్రీకాంత్ ఆదివారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విడదల రజిని, డైమండ్‌బాబు మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తకు ఏ అవసరం వచ్చినా ముందుండి ఆదుకుంటుందన్నారు. రానున్న 2029 ఎన్నికల్లో పార్టీ గెలుపే దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు.

'పదేళ్ల నవ్యాంధ్ర రాష్ట్ర చైతన్య సదస్సు', 'ఘంటసాల సంగీత విభావరి'ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు అన్నదాన సమాజం కళావేదికలో ఈ నెల 18న జరిగే పదేళ్ల నవ్యాంధ్ర రాష్ట్ర సదస్సును, ఘంటసాల సంగీత విభావరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక అమరావతిరోడ్డులో ఉన్న అన్నదానం సమాజం కళావేదిక నందు కార్యక్రమ కన్వీనర్లు మిరియాల ప్రసాదరావు, బాలస్వామిల ఆధ్వర్యంలో ఆదివారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ నవ్యాంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం తొలి అడుగులు వేయటం అభినందనీయమన్నారు. రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్ల తర్వాత తిరిగి అమరావతి రాజధాని పునర్నిర్మాణం అడుగులు పడటం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా నవ్యాంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిలో 25 అడుగుల ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేసి నేటి భావితరాలకు ఘంటసాల గురించి తెలియజేసేందుకు మ్యూజియం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ప్రత్యేకించి పాఠశాల విద్యార్థులకు ఘంటసాల గురించి పాఠ్యాంశం చేర్చాలని ఆయన కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిని సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, ఎన్టీఆర్, ఘంటసాలకు భారతరత్న ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో మద్దు వెంకటస్వామి, ఎస్ సాంబయ్య, మిరియాల గోపి, తూములూరి రాజేంద్రప్రసాద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నిలబెట్టుకోవాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. సీపీఐ 22వ డివిజన్ శాఖ సమావేశం డివిజన్ కార్యదర్శి జగన్నాథం అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కోట మాల్యాద్రి మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని, ట్రూ ఆప్ చార్జీలు వేయమని హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు.... ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల నుంచి ప్రజలపైన రూ.6072 కోట్లు భారం వేయడం సరైంది కాదని అన్నారు. అలాగే రాబోయే కాలంకు ప్రజలపై వేయనున్న మొత్తం రూ.18 వేల కోట్ల భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, ఆ మొత్తాన్ని ప్రభుత్వమే భరాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల హామీల్లో భాగంగా తాము అధికారంలోకి వస్తే పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీను నిలబెట్టుకొని కోరారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని ఈ నెల 18వ తేదీన నగరంలోని వార్డు సచివాలయాల వద్ద అర్హులైన ప్రజలతో జరిగే వ్యక్తిగత అర్జీల కార్యక్రమంలో నగరంలోని అన్ని ప్రాంతాలతో పాటు మీ ప్రాంతంలో కూడా దరఖాస్తులు సచివాలయాలలో ఇప్పించాలని అన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హామీలు అమలు చేస్తారని నమ్మి ప్రజలు గెలిపించడం జరిగిందని, ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. స్థానిక సమస్యలపై దృష్టిపెట్టాలని పార్టీ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొర్ర మస్తాన్, సత్యం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.